

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం    తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA    RNI No: TELTEL/2024/86684



**విలేకరులు కావలెను**


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575



| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 09.05.2026 | సంపుటి: 3 | సంచిక: 97 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | SATURDAY | 09.05.2026 | VOLUME : 3 | ISSUE : 97 | PAGES: 8 | COST: 2/- |


# జూన్ 2న రైతు డిస్కం?

## తీరని విద్యుత్ ఉద్యోగుల సందేహాలు

- అసలెందుకు కొత్త విభజన అంటూ విమర్శలు
- అభ్యంతరాల మధ్యే అధికారుల కసరత్తు
- ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపినా వీడని చిక్కుముడి
- ప్రమోషన్ల 'ఎర' వేసినా వెనకడుగు వేస్తున్న సిబ్బంది
- ఆస్తులు, అప్పుల పంపకంలో అంతుచిక్కని లెక్కలు
- క్షేత్రస్థాయిలో సమన్వయం లేక ప్రమాదంలో నిర్వహణ
- మేధావుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్న సర్కారు

**తెలంగాణ బ్యూరో, రాజముద్ర న్యూస్:**
రైతులకోసం ఒక ప్రత్యేక డిస్కమ్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ విధానాన్ని అభ్యంతరాలు ఆక్షేపణలు వ్యతిరేకతల మధ్య ఎలాగైనా ప్రారంభించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ విద్యుత్ శాఖలో ఇప్పటికే విద్యుత్ పంపిణీ కంపెనీలు రెండు ఉండగా ఉచిత పథకాలన్నీ ఒక చోట చేసి కొత్త డిస్కం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా అవసరమైన ఉద్యోగుల జాబితా, పంచాల్సిన ఆస్తులు అప్పులు నిర్ణయించారు. అప్పుడే కొత్త డిస్కమ్ పై లెక్కలేనన్ని అనుమానాలు

మిగతా 2వ పేజీలో..

# కొడంగల్‌ను నందనవనంగా మారుస్తా



- దేశం మొత్తం నియోజకవర్గం వైపు చూసేలా అభివృద్ధి
- విద్యా హబ్‌గా లగచర్ల.. 6 నెలల్లో సిమెంట్ పరిశ్రమలు
- ఏడాదిన్నరలోపు 'కొడంగల్‌నారాయణపేట' ఎత్తిపోతల పూర్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కొడంగల్‌లో 430 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

**కొడంగల్, రాజముద్ర న్యూస్:**
"దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని, అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం ఉద్వేగభరితంగా ప్రసంగించారు.
దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా

మిగతా 2వ పేజీలో..

## మైనారిటీల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ డిగ్రీ కళాశాలలు

- మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- మూసీ అభివృద్ధిలో గుడితో పాటు మసీదు, చర్చి, గురుద్వారాల నిర్మాణం
- మైనారిటీ సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

2



## శాంతిభద్రతల రక్షణలో రేవంత్ సర్కార్ అట్టర్ ఫ్లాప్



- ఎన్‌సీఆర్‌బీ గణాంకాలతో బట్టబయలైన భయానక పరిస్థితి
- దేశంలోనే 'సైబర్ నేరాల' అడ్డాగా మన రాష్ట్రం..
- హోంమంత్రిగానూ ముఖ్యమంత్రి పూర్తిగా విఫలం
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజం

2

హైదరాబాద్, రాజముద్ర న్యూస్



## ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు

- తొలి దశలో రూ.7,055 కోట్లతో అభివృద్ధి.. 2027 డిసెంబర్ నాటికి పూర్తి
- మనుషులను దూరం చేయం.. భాగస్వాములను చేస్తాం: సబ్ కమిటీ స్పష్టం
- ప్రజల ఆస్తులకు నష్టం కలగకుండా ఆలైన్‌మెంట్‌లో మార్పులు
- రబ్బర్ డ్యామ్ నమూనాను పరిశీలించిన మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొన్నం

3



## తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయి..

- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!
- నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, రాజముద్ర న్యూస్:**
రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం

మిగతా 2వ పేజీలో..



## ఏ అధికారంతోని భూమి పూజా చేద్దామనుకున్నారు..?

- ప్రోటోకాల్ గురించి మీకు తెలియదా.?
- ఉప్పల్ ఎమ్మెల్యేను నిలదీసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..
- కాప్రా కాంగ్రెస్ నేతల ఫిర్యాదుపై స్పందించిన కమిషనర్..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, రాజముద్ర న్యూస్:**
ఏ అధికారంతోని కాప్రా చెరువులో భూమి పూజా చేద్దామనుకున్నారు..?? ప్రోటోకాల్ గురించి మీకు తెలియదా.? అంటూ

మిగతా 2వ పేజీలో..

# ఆర్టిజన్ల డిమాండ్లపై ప్రభుత్వ హామీ వాయిదా



- జాక్ లేవనెత్తిన అంశాలపై మరోసారి కలుద్దామన్న అధికారులు
- మాట ఇచ్చి తప్పడంపై ఉద్యోగుల్లో అసంతృప్తి!
- పవర్ జాక్ పెద్దన్న పాత్రను వద్దనడమే తప్పయిందా!
- అధైర్య పడొద్దన్న టీజాక్ కన్వీనర్ సతీష్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో,రాజముద్ర న్యూస్:**
షరతులు లేకుండా సమ్మె విరమించారు. డిమాండ్ల సాధనకు ఒక వైపు అధికారులు, మరో వైపు కాంగ్రెస్ నేతలు సహకరించారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి హామీ ఇచ్చారు. కానీ విద్యుత్ ఆర్టీజియన్ల సమస్యలు మాత్రం చర్చల వరకే పరిమితం అవుతున్నాయ్. దింతో నేడైన చర్చలు కొలికొచ్చి తమ డిమాండ్లు నెరవేరుతాయనుకున్న ఆర్టీజన్ల ఆశలు అడియాశలయ్యాయ్. తెలంగాణ విద్యుత్ శాఖలో తక్కువ జీతం ఎక్కువ భారం తో జీవితాన్ని గడుపుతున్న ఆర్టిసన్లు గత నెలలో ఒకే సంస్థ ఒకే విధానం అనే నినాదంతో 10 రోజులు

మిగతా 3వ పేజీలో..

## ఐపీఎస్ అధికారి భార్య హత్య.. నేపాలీ గ్యాంగ్ పనే!

- చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఘాతుకం
- నేపాలీ గ్యాంగ్ పనే అని పోలీసుల అనుమానం
- క్లూస్ దొరికాయి.. త్వరలోనే పట్టుకుంటాం: సీపీ సజ్జనార్

2



హైదరాబాద్, రాజముద్ర న్యూస్



## కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీల నిర్వహణ

- తెలంగాణకు మోదీ ఏం తెస్తున్నారని ప్రశ్నించడం సరికాదు
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

**తెలంగాణ బ్యూరో, రాజముద్ర న్యూస్:**
రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతోనే కొనసాగుతున్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోడీ ఏం తెస్తున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారని, గ్రామ పంచాయతీలకు నిధులు అందిస్తున్నది ఎవరో ప్రజలు గమనించాలని

మిగతా 3వ పేజీలో..

# మైనారిటీల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ డిగ్రీ కళాశాలలు

**హైదరాబాద్, మే 8 :**

మైనారిటీ విద్యార్థుల కోసం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని.. వాటిలో నైపుణాభివృద్ధి, ఏఐ శిక్షణ కు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సంప్రదాయ కోర్సులు కాకుండా వారి జీవనోపాధికి ఉపయోగపడే శిక్షణ ఇప్పించాలన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ప్రతిభావంతులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్నట్లే మైనారిటీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని,ఇందు కోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3కి ఎంపికైన మైనారిటీ అభ్యర్థుల్లో ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేసి మైనారిటీ సంక్షేమ శాఖలో బాధ్యతలు అప్పగించి... ఆ శాఖ పరిధిలో చేపట్టే అన్ని కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగించేలా వారిని తీర్చి దిద్దాలని సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమానికి గ్రూప్‌స్‌కు ఎంపికైన వారిని, క్రీడాకారులను ఆహ్వానించి విద్యా, క్రీడల ప్రాధాన్యతను వారికి తెలియజేయాలని సూచించారు.

ఇమామ్, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ పారితోషికాలను క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మైనారిటీ పాఠశాలల్లో బోధనలో ఏఐకు ప్రాధాన్యమివ్వాలని సీఎం సూచించారు. భూ లభ్యత ఉన్న చోట ఖబరస్తాన్‌లకు స్థలాలను కేటాయిస్తామని సీఎం తెలిపారు. డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఇంజిన్లతో రీట్రోఫిట్టింగ్ చేయడం ద్వారా ఆటోడ్రైవర్లకు ఇంధన ఖర్చులు లేకుండా చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఒక ప్రణాళిక రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

మూసీ రివర్ ఫ్రంట్‌లో భాగంగా గుడితో పాటు మసీద్, చర్చి, గురుద్వారా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయా మతాలకు సంబంధించిన సంస్కృతుల అధ్యయనం, భారత దేశ విశిష్టతను, తెలంగాణలోని గంగా జమునా తెహ్‌జీబ్ ను తెలియజేసేలా ఆ కట్టడాలు ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. మన సంస్కృతులను అధ్యయనం చేసే గొప్ప అధ్యయన కేంద్రాలుగా అవి పరిఢవిల్లాలని సీఎం ఆకాంక్షించారు. సమీక్షలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు) మహ్మద్ షబ్బీర్ అలీ, టీజీఎంఆర్ఈఐఎస్ ప్రెసిడెంట్ మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హజ్ కమిటీ ఛైర్మన్ సయ్యద్ గులామ్ అఫ్జల్ బియాబాని, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మహ్మద్ ఓబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ కొకడాన్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న రైతు డిస్కం?

**మొదటిపేజీ తరువాయి**

మొదలయ్యాయి. వాస్తవానికి ఇప్పుడు తెలంగాణలో ఉన్న రెండు డిస్కం ల లో పరిపాలన సౌలభ్యానికి అనుకూలంగా వ్యవస్థ ఉంది. ప్రస్తుతం ఉన్న డిస్కంలలో ఒకటి హైదరాబాద్ కేంద్రంగా మరొకటి వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్నాయి .ఈ డిస్కం ల ఆధ్వర్యంలోనే ఇప్పటివరకు ఎల్టి, ఎచ్టీ , నిర్వహణ కొనసాగుతోంది.

**అవసరం లేకున్నా ఆస్తులు విభజించి**

విద్యుత్ శాఖలో ఉచిత పథకాల డిస్కమ్ గా ఏర్పాటు చేస్తున్న రైతు డిస్కం అనేది కేవలం ఉన్న రెండు డిస్కం లనుండి ఆస్తులను అప్పులను ఉద్యోగులను తీసుకొని ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వం చెబుతుంది ఏంటంటే ఉచిత కరెంట్ వాడే వ్యవసాయ లైన్లు, మిషన్ భగీరత లాంటి పథకాలు వేరు చేస్తూ వాటికోసం మాత్రమే ఈ డిస్కం ఏర్పాటు చేస్తున్నామంటున్నారు.

**సమన్వయం ఎలా?**

వ్యవసాయ వినియోగదారులకోసం ఏర్పాటు చేసిన 5,22,479 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు,2,61,240 కిలోమీటర్ల ఎల్టీ లైన్ కొత్త డిస్కం పరిధిలోకి రానుంది.ప్రస్తుతం ఉన్న రెండు డిస్కం లు వీటి నిర్వహణ చూస్తుండగా ప్రసుత్తం వీటిని కొత్త రైతు డిస్కం కు బదిలీ చేస్తారట. వీటి విలువను 4929 కోట్లుగా లెక్కగట్టారు,అలాగే వీటి నిర్వహణకోసం ఉన్న రెండు డిస్కం ల నుండి 660 మంది ఇంజనీర్లను, 1000 మంది సిబ్బందిని, మరో 340 అదనంగా ఉద్యోగులను కేటాయిస్తున్నారు. మొత్తం 660 మండలాలకు విస్తరించి ఉన్న ఈ లైన్ల నిర్వహణకు కేవలం 2000 మంది ఎలా సరిపోతారని ఉద్యోగుల ఆక్షేపన,ఇప్పటివరకు డివిజన్ సర్కిల్ కేంద్రంగా జరిగిన పరిపాలన




రైతు డిస్కం లో జోన్ కేంద్రంగా సాగనుంది. ఇది కూడా ఒక పెద్ద సమస్యే. జోన్ అంటే ఉమ్మడి మూడు జిల్లాలుగా ఉంటుంది. అలాంటప్పుడు క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులను బదిలీ చేస్తే అ జోన్ పరిధిలో ఎక్కడికైనా వెళ్లాల్సిందే.దీనిని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అలాగే వేలాది సర్వీస్ కన్నెక్షన్లు వందల సంఖ్యలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణ సైతం ఒక్కరే చేయాల్సి రావడం మరో సమస్య. తక్కువ సిబ్బంది కేటాయించి వాటి నిర్వహణ సాధ్యం కానపుడు వాళ్ళనే బాధ్యులు చేస్తారు కదా అనేది ఉద్యోగ సంఘాల వాదన. ఇక పోతే కేవలం డిటీఆర్ ల నిర్వహణ, ఎల్టి లైన్ ల వరకే రైతు డిస్కం ల పని కావడంతో 11కేవీ ,33కేవీ లైన్లలో సాంకేతిక సమస్యలు ఏర్పడినపుడు రెండు డిస్కామ్ ల ఉద్యోగుల మధ్య సమన్వయము ఎలా అన్నది పెద్ద సమస్య.అలాగే కొత్త ఉచిత సర్వీసులు ఎలా ఇస్తారు. ట్రాన్సఫార్మర్ల రిపేర్ సెంటర్ల నిర్వహణ, ఉచిత లైన్ల మరమ్మతుకు కావాల్సిన సామాగ్రికి ప్రత్యేక స్టోర్ ఉంటుందా? ఇలా లెక్కలేనన్ని అనుమానాలకు సమాధానం లేకుండానే డిస్కామ్ ఏర్పాటు పై ముందుకు పోతున్నారన్న విమర్శలు ఉన్నాయ్.

**ఉద్యోగుల భద్రత ఎలా?**

కొత్తగా ఏర్పాటు చేస్తున్న రైతు డిస్కామ్ లకు వెళ్ళే ఉద్యోగులకు యాజమాన్యం పదోన్నతి అనే ఎర వేసింది. ఇందులోకి వచ్చే వారికీ వారు చేస్తున్న హోదా కంటే పై హోదా ఇస్తామని యాజమాన్యం కొత్త జీవో లో పేర్కొంది.కానీ ఉద్యోగుల పెన్షన్ విధానం జీతభత్యాలు,పిఅర్సి లాంటివి ఏ ప్రాతిపదికన ఇస్తారో ఇప్పటికి వివరణ లేదు. గతంలో విద్యుత్ బోర్డు ను సంస్కరణలు తెచ్చి విభజించినపుడు ఉద్యోగ సంఘాల కృషితో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి పదవి విరమణ అనంతరం ఎలాంటి ఆర్థిక సమస్యలు తలెత్తకుండా చేసారు. కానీ అదే తీరుగా కొత్త డిస్కామ్ లో ఉంటుందని ఎక్కడ వివరించలేదు.

**వద్దని వారిస్తున్నా మొండిగా ముందుకు**

కొత్త డిస్కామ్ ఏర్పాటు లాబాటనష్టాలపై ఇప్పటికే అటు ఉద్యోగ సంఘాలతో ఎన్నో సార్లు చర్చలు జరిగాయి. అందులో కొత్త డిస్కామ్ ఏర్పాటు లాభాలపై ఎక్కడ యాజమాన్యం సరైన వివరణ ఇవ్వలేదు. ఏదైనా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నపుడు దూరదృష్టితో అలోచించి చేస్తారు. కానీ రైతు డిస్కామ్ మాత్రం కేవలం ఉచితాల డిస్కామ్ గా ఏర్పాటు చేసారు. ఇది ఉన్న ఆస్తులను అప్పులను, ఉద్యోగులను బదలాయించి ఏమాత్రం కొత్త ప్రయోజనం లేకుండా ఏర్పాటు చేస్తున్న డిస్కామ్ అని విద్యుత్ రంగ నిపుణుల వాదన. సంస్థ ఏర్పాటు మూలంగా కొత్తగా జరిగేది ఎం ఉండదని కానీ లెక్కలేని సమస్యలకు కేంద్రం కానున్నాడన్నది వారి వాదన. ఏది ఏమైనా సర్కారు జీవో ఇచ్చింది. మేము ఏర్పాటు చేస్తామన్నట్టు అధికారులు హడావిడి ఇలా కొనసాగుతోంది.

# కొడంగల్‌ను నందనవనంగా మారుస్తా

**మొదటిపేజీ తరువాయి**

అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల హాస్పిట) నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు.

కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యా హబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయి..

**మొదటిపేజీ తరువాయి**

చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు.

శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ డియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తి పాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఐపీఎస్ అధికారి భార్య హత్య.. నేపాలీ గ్యాంగ్ పనే!

**హైదరాబాద్, మే 8:**

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్యకు గురైందని తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని తెలిపారు.

నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ వెల్లడించారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరి కొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులు బ్యాక్ గేట్ నుంచి ఇంట్లోకి ప్రవేశించారని.. ఘటన అనంతరం వెనుక నుంచి పారిపోయారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.



# ఏ అధికారంతోని భూమి పూజా చేద్దామనుకున్నారు..?

**మొదటిపేజీ తరువాయి**

ఉప్పల్ ఎమ్మెల్యేపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సం విషయంలో మంత్రులు, జిల్లా మంత్రులు ఉంటారని మీకు తెలుసు కదా. వారిని ఎవరినీ కూడా కాదని మీరే ఎలా భూమి పూజా చేద్దామనుకున్నారంటూ ఎమ్మెల్యేను హైడ్రా కమిషనర్ నిలదీశారు కాప్రా చెరువు అభివృద్ధికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి రూ.35 కోట్ల నిధులను మంజూరు చేయించారు. త్వరలోనే జిల్లా ఇంఛార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెరువులో అభివృద్ధి పనులకు తానే భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కాప్రా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఇదే విషయం చెప్పారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఫోన్ చేసి పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ప్రకారమే భూమిపూజ జరుగుతుందని కాప్రా కాంగ్రెస్ నేతలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ జిల్లా మాజీ ఏ ఎం సి కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి,పొట్టు బాబురావు, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, తోటకూర శ్రీకాంత్ గుణశేఖర్,రాజశీలన్ తదితరులు పాల్గొన్నారు



# శాంతిభద్రతల రక్షణలో రేవంత్ సర్కార్ అట్టర్ ఫ్లాప్

**హైదరాబాద్, మే 8 :**

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని, ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా హోంమంత్రిగా కూడా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్ అయ్యారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు (MLA Harish Rao) తీవ్రంగా విమర్శించారు. 2024 ఎన్‌సీఆర్‌బీ గణాంకాలే (NCRB 2024 Data) తెలంగాణలో నేరాల పెరుగుదలకు నిలువుటద్దమని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్‌సీఆర్‌బీ గణాంకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందన్న వాస్తవాన్ని బయటపెట్టాయని అన్నారు.

దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు నమోదవుతున్న రాష్ట్రంగా తెలంగాణ మారడం అత్యంత ఆందోళనకరమన్నారు. 2024లో తెలంగాణలో 27,230 సైబర్ నేరాలు నమోదయ్యాయని, ఇది దేశవ్యాప్తంగా నమోదైన కేసుల్లో గణనీయమైన శాతమని తెలిపారు. 2023తో పోలిస్తే సైబర్ నేరాలు దాదాపు 49 శాతం పెరగడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు నమోదవుతున్న నగరాల్లో ఒకటిగా మారిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసులు కూడా భయానకంగా పెరిగాయని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. 2024లో తెలంగాణలో 25,500 మంది మిస్సింగ్ కేసులు నమోదవగా, వారిలో వేలాది మంది ఇప్పటికీ ఆచూకీ లభించలేదన్నారు. ప్రతి రోజు సగటున ఆరుగురు చిన్నారులు అదృశ్యమవుతున్న పరిస్థితి నెలకొనడం దారుణమన్నారు.

చిన్నారులపై నేరాలు కూడా భారీగా పెరిగాయని తెలిపారు. 2024లో రాష్ట్రంలో చిన్నారులపై 6,767 కేసులు నమోదయ్యాయని, కిడ్నాప్‌కు గురైన చిన్నారుల్లో అధిక శాతం బాలికలేనని చెప్పారు. మహిళలపై నేరాలు పెరిగాయని, 2022లో 22,066 కేసులు ఉండగా 2024లో అవి 24,495కు పెరిగాయని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా కేసుల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం రాష్ట్ర పోలీస్ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో 2024లో 423 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు కావడం అత్యంత ఆందోళనకరమన్నారు. రాష్ట్రంలో మొత్తం కాగ్నిజబుల్ నేరాలు కూడా భారీగా పెరిగాయని తెలిపారు. 2022లో 1,65,830 కేసులు ఉండగా, 2024 నాటికి అవి 2,17,976కు చేరుకున్నాయని అన్నారు. ప్రతి లక్ష జనాభాకు తెలంగాణలో నేరాల రేటు 568.9గా ఉండగా, దేశ సగటు 418.9 మాత్రమే ఉండటం రాష్ట్ర పరిస్థితిని స్పష్టంగా చూపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు పెరగడం, మహిళలు మరియు చిన్నారుల భద్రత క్షీణించడం రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమన్నారు. వేలాది సైబర్ నేరాల కేసులు, మిస్సింగ్ కేసులు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత క్లిష్టమైన కేసులను కూడా వేగంగా ఛేధించేవారని, కానీ ప్రస్తుతం కరీంనగర్‌లో జరిగిన పట్టపగలు నగల దుకాణం దోపిడీ ఘటనలో నిందితులను ఇప్పటికీ పట్టుకోలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమన్నారు.

**రాజకీయ ప్రచారం కోసం ప్రజలను బలి చేయొద్దు..**

పట్టపగలు, ప్రజల ముందే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయని, ఐఏఎస్ క్వార్టర్స్‌లో ఐపీఎస్ అధికారిణి భార్య హత్య వంటి ఘటనలు రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రలకు నిదర్శనం అన్నారు. సీపీ సుమతి నిర్వహించిన ఆపరేషన్‌తో హైదరాబాద్‌లో మహిళల భద్రత ఎంత డొల్లగా మారిందో బయటపడిందన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహించడం మాత్రమే కాకుండా, క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతలను కాపాడటంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని హరీశ్ రావు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం, రాజకీయ కక్షసాధింపు, మీడియా మేనేజ్‌మెంట్‌పైనే దృష్టి పెట్టి ప్రజల భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. తెలంగాణలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సైబర్ నేరాలు, మిస్సింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, మహిళలు మరియు చిన్నారులకు మెరుగైన భద్రత కల్పించాలని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ప్రజల భద్రతను రాజకీయ ప్రచారం కోసం బలి చేయొద్దని హరీశ్ రావు హెచ్చరించారు.

# కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీల నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి**

అన్నారు.
ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బీజేపీ బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మద్దతు లేకుండా రాష్ట్రానికి నిధులు రావడం సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల నిర్వహణలో కేంద్ర నిధులే కీలకంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈటల వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనకు ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అసంతృప్తి పెరుగుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు కూడా గట్టి సమాధానం ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ తొలి లక్ష్యం జీహెచ్ఎంసీ ఎన్నికలేనని, ఆ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ, అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారిస్తామని ఈటల రాజేందర్ తెలిపారు.





## ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రభుత్వ సహాయం

- **కాలుష్య రహిత హైదరాబాద్ లక్ష్యంగా సీఎం రేవంత్**
- **హజ్ యాత్రికుల బస్సులకు జెండా ఊపిన ముఖ్యమంత్రి**
- **హాజీల అదనపు భారాన్ని భరిస్తామని ప్రకటన**

**హైదరాబాద్, మే 8**

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలోని ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న ఆటోలకు ప్రభుత్వ నిధులతో రెట్రో ఫిట్టింగ్ చేయించేందుకు ఐదు కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ హజ్ హౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి హజ్ యాత్రకు బయలుదేరుతున్న యాత్రికుల బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింలు తనకు రెండు కళ్ల లాంటి వారని, ఇద్దరూ అన్నదమ్ముల్లా కలిసి తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనారిటీల నిష్పత్తికి అనుగుణంగా సంక్షేమ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మైనారిటీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత ఉపాధిపై కూడా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో వైట్ కాలర్ ఉద్యోగాలకు ముప్పు పెరుగుతోందని, అందువల్ల నైపుణ్యాభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. స్కిల్స్ యూనివర్సిటీలు, పాలిటెక్నిక్, శిక్షణా కేంద్రాల్లో చదివి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అమెరికా, మిడిల్ ఈస్ట్ దేశాలతో పాటు జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా వంటి దేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. యువత ప్రపంచ స్థాయి నైపుణ్యాలు సంపాదించాలని సూచించారు. ఇరాన్ యుద్ధ పరిస్థితుల కారణంగా పెట్రోల్ ధరలు పెరిగాయని చూపిస్తూ హజ్ యాత్రికులపై ఒక్కొక్కరికి రూ.10 వేల అదనపు భారం మోపారని సీఎం పేర్కొన్నారు. ఈ భారాన్ని భరించలేని పరిస్థితి ఉన్నందున 7 వేల మంది హాజీలపై పడిన అదనపు వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుందని ప్రకటించారు. గత ఏడాది హజ్ యాత్ర సందర్భంగా జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మరణించిన విషయాన్ని గుర్తుచేసిన ముఖ్యమంత్రి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించిందని తెలిపారు. మైనారిటీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## మహిళా సంఘాలకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్, మే 7 :**

మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అర్హత గల మహిళా సంఘాలకు అందిస్తున్న రూ.5 లక్షల వడ్డీ లేని రుణాల పరిమితిని ఇకపై రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (Minister Seethakka) ప్రకటించారు. మహిళా సంఘాలు తీసుకునే రూ.10 లక్షల వరకు బ్యాంకు రుణాలకు సంబంధించిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా స్వయం సహాయక బృందాల వార్షిక రుణ ప్రణాళిక 202627 ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, స్త్రీనిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్, ఎస్ఎల్బీసీ కన్వీనర్ సతీష్ కుమార్, ప్రముఖ బ్యాంకర్లు, అధికారులు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ. 26,621.47 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. గత 2025-26లో మహిళా సంఘాలకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో రూ. 40 వేల కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకుంటే, 60 వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదంతా మహిళా సంఘాలు బ్యాంకర్ల సహకారంతోనే సాధ్యమైంది అని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంట కొనుగోలు కేంద్రాల్లో 40 శాతం కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించాం" అని తెలిపారు. గతంలో మహిళలకు చిన్న మొత్తాల రుణాలు కూడా లభించని పరిస్థితి ఉండేదని, ఇప్పుడు లక్షల రూపాయల రుణాలు బ్యాంకులు నమ్మకంతో ఇస్తున్నాయని చెప్పారు. మహిళా సంఘాలు రుణాల రీపేమెంట్‌లో అద్భుతమైన క్రమశిక్షణ చూపిస్తున్నాయని, ఎస్‌హెచ్‌జీల ఎన్పీఏ కేవలం 1.40 శాతంగా ఉండటం మహిళల ఆర్థిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు.

# ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు

**హైదరాబాద్, మే 8 :**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు (Musi River Rejuvenation) పనులను ఆగస్టు నాటికి ప్రారంభించాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని తెలిపింది. నిర్మాణాలపై ఎక్కువ ప్రభావం లేకుండా అలైన్‌మెంట్‌లు మార్చాలని సూచించింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక లక్ష్యంతో చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదు, వారిని భాగస్వాములను చేయడమేనని చాటి చెబుతూ అధికారులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల్లో ఉన్న ప్రతి అనుమానాన్ని నివృత్తి చేసి, వారిలో పూర్తి స్థాయి విశ్వసనీయత కల్పించేలా అధికారుల కార్యాచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. ప్రజల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని కమిటీ నొక్కి చెప్పింది. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తోంది. ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇప్పటికే ఉన్న నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్‌ను మార్చుకోవాలని కమిటీ సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించింది.
"మూసీ పునరుజ్జీవనం ద్వారా నగరం రూపురేఖలు మారడమే కాకుండా, పరివాహక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ అద్భుత ప్రాజెక్టు సాకారం అవుతుందని, "అభివృద్ధి - ప్రజాహితం" రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు దిశ నిర్దేశం చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం శుక్రవారం ప్రజాభవన్ లో జరిగింది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారలతో కలిసి డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనులకు సంబంధించిన క్యాలెండర్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
5 దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు
మూసి పునర్జీవన ప్రాజెక్టు 5 దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నామని, దీనిలో భాగంగా ఫేజ్ 1 సుమారు ₹7,055 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ నుంచి నిధులు సమకూర్చుకునేందుకు సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు మంత్రులకు వెల్లడించారు. ఫేజ్ 1లో భాగంగా హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్, ఉస్మాన్ సాగార్ నుంచి బాపుఘాట్ 21 కిలోమీటర్ల మేరకు నిర్మాణ పనులను ఏటువంటి ప్రభావం లేని తొలి ఐదు కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు అదేశించారు.
మూసీ పునర్జీవనంలో భాగంగా నదిలో ఉన్న చెత్త చెదరాన్ని తొలగించి, పరిశుభ్ర పర్చడం, హైడ్రాలజీ ప్రకారంగా రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, నదికి రెండు వైపులా రోడ్ల నిర్మాణం, నదికి రెండు వైపులా ప్రధాన మురుగు నీటి కాలువల నిర్మాణాం, నాలాలు ఏర్పాటు, నీటి నిల్వ కోసం బ్యారేజీల నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని రూపొందించిన డిపిఆర్ ను మూసి ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి నర్సింహ్మారెడ్డి మంత్రులకు వివరించారు.
ఈస్ట్‌టువెస్ట్ కారిడార్ లో భాగంగా నార్సింగి - గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం చేయనున్నామని, ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణపై డిపిఆర్ తయారీ దశలో ఉందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మీర్ ఆలం ట్యాంకు పురోగతి పనులను వివరించారు. గాంధి సరోవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కావాల్సిన భూమిని రక్షణ శాఖ నుంచి బదలాయింపు చేసుకునే అంశంపై చర్చించారు. పర్యావరణానికి సంబంధించిన అన్ని అనుమతులను తీసుకొని ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధికారులను అదేశించారు, మూసి ప్రాజెక్టు పునర్జీవనం వల్ల కలిగే ఉపయోగాల గురించి నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక, అనుమతులు, విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎక్కడా జాప్యం లేకుండా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. రాజధాని అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన గడువును నిర్ణయించిందని వెల్లడించారు. అన్ని రకాల అనుమతులు, విధానపరమైన ప్రక్రియలు పూర్తి చేసుకుని 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించాడానికి లక్ష్యంగా పెట్టుకొవాలన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్నారు.. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్ ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టైంలైన్ నిర్దేశించుకొని స్పష్టమైన పురోగతి కనిపించే విధంగా పనుల నిర్మాణం జరుగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించి ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో సాంకేతికపరమైన అంశాలలో ఐఐటి, జెఎన్ టియూ సంస్థల నుంచి తగిన సహాకారం తీసుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించే విధంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. రబ్బర్ డ్యాం నమూనాల పరిశీలించిన మంత్రులు
మూసీ పునర్జీవం ప్రాజెక్టులో టూరిజం అభివృద్ధిలో భాగాంగ నదిలో పలు చోట్ల చెక్ డ్యాంల తరహాలో రబ్బర్ డ్యాంలను ఏర్పాటు చేయనున్నారు. వీటి నిర్మాణాల వల్ల నీటి నిల్వను పెంచడం, జలక్రీడలు, మరియు బోటింగ్ సదుపాయాలకు ఉపయోగపడుతుంది. ఒబెర్ మేయర్ స్పిల్ వే గేట్ టెక్నాలజీ రూపొందించిన రబ్బర్ డ్యాం నమూనాను ప్రజా భవన్ లో మంత్రులు ఆసక్తిగా తిలకించారు. నాసిక్, ముంబాయి నగరాల్లో ఈ టెక్నాలజీ సంస్థ నిర్మాణం చేసిన రబ్బర్ డ్యాంలను పరిశీలించి తగిన అధ్యయనం చేసిన తరువాత నివేధిక ఇవ్వాలని అధికారులను మంత్రులు అదేశించారు. ఈ సమవేశంలో మెట్రో పాలిటన్ ఏరియా అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, డిప్యూటి సీఎం సెక్రటరీ కృష్ణా భాస్కర్, వాటర్ బోర్డు ఎం.డి అశోక్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు అత్యంత ప్రమాదకరమైన ముప్పుగా మారాయి

- **సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్**

**సైబరాబాద్, మే8 :**

ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు అత్యంత ప్రమాదకరమైన ముప్పుగా మారాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులతో శుక్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయ ఆడిటోరియంలో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో బ్యాంకులు , పోలీసుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా దర్యాప్తును వేగవంతం చేయడం, ముఖ్యంగా మ్యూల్ అకౌంట్ల నియంత్రణ, ఖాతాల ఫ్రీజ్ , డిఫ్రీజ్ ప్రక్రియలు, బాధితులకు నగదు వాపసు ఇవ్వడం , డిజిటల్ మోసాల విచారణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ఆన్‌లైన్ స్కామ్‌లు, నకిలీ పెట్టుబడి పథకాలు, ఫ్రీలాంచ్ ఆఫర్లు, కాల్ సెంటర్ మోసాలు, క్రిప్టో కరెన్సీ స్కామ్‌లు తదితరాల ద్వారా ప్రజలు భారీ మొత్తంలో డబ్బును కోల్పోతున్నారని అన్నారు. చాలామంది తమ జీవితకాల పొదుపులను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సైబరాబాద్ పరిధిలో 2025 సంవత్సరంలో సైబర్ మోసాల కారణంగా ప్రజలు రూ.438 కోట్లను కోల్పోగా, 2026 సంవత్సరంలో ఇప్పటివరకు రూ.104 కోట్లను కోల్పోయినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా అవగాహన పెరుగుతున్నప్పటికీ, మరింత అప్రమత్తత , పటిష్టమైన నివారణ చర్యలు అవసరమని ఆయన స్పష్టం చేశారు. బ్యాంకింగ్ డేటా భద్రత, మ్యూల్ అకౌంట్ల నియంత్రణ, దర్యాప్తులకు బ్యాంకుల నుంచి సకాలంలో సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించడానికి ప్రతి బ్యాంకులో ప్రత్యేకమైన మరియు కేంద్రీకృత 'సైబర్ సెల్స్' ఏర్పాటు చేయాలని సీపీ కోరారు. ప్రజలు కూడా పెట్టుబడులు పెట్టే ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని , నేరగాళ్లకు సహకరించవద్దని విజ్ఞప్తి చేశారు. దర్యాప్తులో ఎదురవుతున్న సవాళ్ల గురించి సైబర్ క్రైమ్ డీసీపీ టి. సాయి మనోహర్ మాట్లాడుతూ బ్యాంకుల నుండి ఖాతా వివరాలు, కేవైసీ పత్రాలు , ఫ్రీజ్ కన్ఫర్మేషన్లు అందడంలో జరుగుతున్న ఆలస్యం



వల్ల నిందితులను పట్టుకోవడం కష్టమవుతోందని తెలిపారు. మ్యూల్ అకౌంట్లను నియంత్రించడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, ఒకసారి ఖాతాను ఫ్రీజ్ చేసిన తర్వాత ఎలాంటి డెబిట్ లావాదేవీలు జరగకుండా చూడాలని బ్యాంకర్లకు సూచించారు. ఖాతాల ఫ్రీజ్ , డిఫ్రీజ్ ప్రక్రియల్లో జరుగుతున్న ఆలస్యంపై కూడా చర్చించారు. సీఎస్‌బీ ఎస్పీ సాయి శ్రీ ఎన్‌సీఆర్‌బీ డాటాను విశ్లేషిస్తూ, ప్రతి బ్యాంకులో అప్‌డేట్ చేయబడిన నోడల్ ఆఫీసర్ వివరాలతో కూడిన 'సైబర్ క్రైమ్ రెస్పాన్స్ డెస్క్' ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల కమ్యూనికేషన్ వేగవంతం కావడమే కాకుండా, కష్టమర్ల సొమ్మును కాపాడవచ్చునని తెలిపారు. బ్యాంక్ సిబ్బందికి సైబర్ నేరాల ప్రక్రియలపై శిక్షణ ఇవ్వాలన్నారు. కార్పొరేట్ ఖాతాలకు సంబంధించిన రిలేషన్ షిప్ మేనేజర్ల వివరాలను పంచుకోవాలని అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి, క్రైమ్స్ డీసీపీ ఏ. ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, సీఎస్‌బీ ఎస్పీ సాయి శ్రీ , హెచ్‌డీఎఫ్‌సీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆర్టిజన్ల డిమాండ్లపై ప్రభుత్వ హామీ వాయిదా

**మొదటిపేజీ తరువాయి**

సమ్మె చేపట్టారు. అప్పట్లో ప్రభుత్వ పెద్దల హామీ మేరకు షరతులు లేకుండానే సమ్మె విరమించారు. ఐతే ఆ తర్వాత పలుమార్లు యాజమాన్యం తో భేటీ ఐనా చర్చల వరకు పోలేదు. ఐతే శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశాలతో ఇంధనశాఖ కార్యదర్శి, టీజీయెస్పిడిసీఎల్ సీఎండీ, ట్రాన్స్కో సీఎండీ, టీజీఆర్పిడిసిఎల్ సీఎండీ లతో టీజాక్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా తమ ప్రధాన డిమాండ్ల ను పరిష్కరించాలని టీజాక్ నేతలు కోరారు. ఇందులో గ్రేడ్ కన్వర్షన్ కు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారట.ఇక ప్రధాన డిమాండ్ ఐన ఏపిఎస్ఈబి రూల్స్ అమలుపై మరికొంత సమయం కావాలని యాజమాన్యం చెప్పిందట దింతో చర్చ జరగకుండానే వాయిదాపడ్డట్టైంది.

**ఆందోళనలో ఆర్టిసన్లు !**

ప్రభుత్వ హామీ ఇచ్చిన హామీ ఈ రోజు అమలుకు నోచుకుంటుందని 20 వేల మంది కార్మికులు గంపెడాశతో ఎదురు చూసారు. కానీ చర్చలు అసంపూర్తిగానే ముగియడంతో ఆర్టీసన్లు అసహనానికి గురయ్యారు. డిమాండ్లు అన్ని తెల్సు ఐనా ఇంకా కాలయాపన చేస్తున్నారంటే సమస్య పరిష్కరించే దిశలో యాజమాన్యం లేదని స్పష్టం అవుతుందని ఓ యూనియన్ నేత పేర్కొన్నారు. అప్పుడు మంత్రి మాటను నమ్మి సమ్మె వాయిదా వేస్తే ఇప్పుడు ఇలా డిమాండ్లను నెరవేర్చకుండా తిప్పుకోవడం బాగా లేదని ఆ నేత పేర్కొన్నారు.

**పవర్ జాక్ మాట వినుంటే**

ఆర్టీసియన్ల సమ్మె జరుగుతున్నపుడు ప్రభుత్వ పెద్దలతో రెగ్యులర్ ఉద్యోగులకు సంబందించిన పవర్ జాక్ చర్చలు జరిపింది. ఆ సందర్భంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క షరతులు లేకుండా సమ్మె విరమిస్తే సాధ్యమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పారట. అదే విషయాన్ని టీజాక్ నేతల ముందు ఉంచగా పవర్ జాక్ ప్రతిపాదనను వాళ్ళు తిరస్కరించారు. ఆ తరవాత షరతులు లేకుండానే ఒప్పుకున్నారు. మొదట్లో పవర్ జాక్ చెప్పినపుడు సమ్మె విరమించి ఉంటె వాళ్లపై వత్తిడి ఉండేది విద్యుత్ శాఖలో అన్ని సంఘాల కలియక పవర్ జాక్ కాబట్టి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఇంత తాత్సారం చేసేవారు కాదని కొందరు వాదిస్తున్నారు. ఆ తదనంతర పరిమాణాలతో ఇప్పుడు టీజాక్ పవర్ జాక్ నేతల మధ్య కొంత దూరం పెరగడం కూడా యాజమాన్యం కు కలిసొచ్చింది.

**ప్రధానసంఘాలపై విమర్శలు ఆర్టీసన్లకు శాపంగా మారాయ?**

విద్యుత్ శాఖలో సమ్మె మూలంగా ఒకవైపు ఆర్టీసియన్లు మరోవైపు రెగ్యులర్ ఉద్యోగులు అన్న విదంగా మారింది పరిస్థితి. సమ్మె అనంతరం కొందరు టీజాక్ నేతలు ఏళ్లుగా ఉన్న ప్రధాన సంఘాలపై విమర్శలు చేయడం కొందరు ఏకంగా సమ్మె చేయమని చెప్పి ప్రధాన సంఘాలు తప్పించుకున్నాయని ప్రచారం చేయడం సైతం పవర్ జాక్ మౌనానికి కారణమైందని తెల్సుతోంది. విద్యుత్ శాఖలో సమస్యలపై నిత్యం పోరాడే సంఘాలపై ఇష్టారీతిగా మాట్లాడటం వాళ్ళ ఆర్టిసన్లు సమస్యల పరిష్కారం ముందుకు పోవడం లేదన్న విమర్శ ఉంది.

**ఆర్టిసన్లు అధైర్యపడొద్దు : టీజాక్ కన్వీనర్ సతీష్ రెడ్డి**

తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్లు ఎవరు అధైర్య పడొద్దని టీజాక్ కన్వీనర్ సతీష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం యాజమాన్యం తో చర్చల అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. యాజమాన్యానికి మా ప్రధాన డిమాండ్లను వివరించాం. అందుకు వారు కొంత సమయం అడిగారు. 3 రోజుల్లో మళ్లి కలుస్తాం అంతా సానుకూలంగానే ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. ప్రధాన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం తప్పదని అయన అన్నారు.




సంపాదకీయం

# మెజారిటీ లేకపోవడం గవర్నర్ తప్పా?

## రాజ్యాంగం తెలియని విమర్శలపై విశ్లేషణ
## గవర్నర్ పరిధి.. రాజ్యాంగ విధి
## హంగ్ వేళ హార్స్ ట్రేడింగ్‌కు అడ్డుకట్టే లక్ష్యం
## టీవీకే అధినేత విజయ్‌కు 'మ్యాజిక్ ఫిగర్' సవాల్
## సర్కారియా కమిషన్ సిఫారసుల మాటేమిటి?

**రాజ్యాంగం, ప్రజాస్వామ్య ప్రక్రియలు, చట్టసభల పనితీరుపై కనీస అవగాహన లేకుండా విమర్శలు చేయడం రాజకీయ ఫ్యాషన్ అయిపోయింది. ముఖ్యంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అక్కడ నెలకొన్న 'హంగ్' (ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాని స్థితి) నేపథ్యంలో గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ తీరుపై కొందరు సినిమా నటులు, ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఉండాల్సిన కనీస బలం (మ్యాజిక్ ఫిగర్) 118. కానీ, అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల వద్దే ఆగిపోయింది. ఈ క్రమంలో గవర్నర్ మద్దతు లేఖలు కోరడంలో తప్పు పట్టాల్సిన అవసరమేముంది?**

### అతిపెద్ద పార్టీ అంటే అధికారం కాదు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. అయితే, హంగ్ ఏర్పడినప్పుడు ఎవరిని పిలవాలన్నది గవర్నర్ 'విచక్షణాధికారం' మీద ఆధారపడి ఉంటుంది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం.. ముందుగా ఎన్నికల పూర్వ కూటమికి, అది లేని పక్షంలో అతిపెద్ద పార్టీకి అవకాశం ఇవ్వవచ్చు. కానీ, కేవలం అతిపెద్ద పార్టీగా గెలిచినంత మాత్రాన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎక్కడా రూల్ లేదు. సదరు పార్టీకి సభలో మెజారిటీ నిరూపించుకోగల సభ్యుల మద్దతు ఉందని గవర్నర్ సంతృప్తి చెందాలి. 108 సీట్లు ఉన్న విజయ్, మిగిలిన 10 మంది ఎమ్మెల్యేల మద్దతు లేఖలను సమర్పించకుండానే గవర్నర్‌పై ఒత్తిడి తీసుకురావడం అప్రజాస్వామికం.

### హార్స్ ట్రేడింగ్‌కు చెక్ పెట్టేందుకేనా?

ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాక బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కోరడంలోనే అసలు మెలిక ఉంది. అధికారం చేతిలోకి వచ్చాక ఇతర పార్టీల ఎమ్మెల్యేలను 'కొనుగోలు' చేయడం భారత రాజకీయంలో కొత్తేమీ కాదు. గతంలో గోవా, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇలాంటి పరిణామాల వల్ల ప్రజాస్వామ్యం అపహాస్యమైంది. అటువంటి దుష్ట సంప్రదాయాలకు తావు ఇవ్వకుండా, ముందే మద్దతు లేఖలు కోరడం ద్వారా గవర్నర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తున్నారు. దీనిని బీజేపీ అజెండాగా చిత్రీకరించడం ప్రకాష్ రాజ్, విశాల్ వంటి వారి అజ్ఞానానికి నిదర్శనం తప్ప మరొకటి కాదు.

### బిహార్ 2005 పాఠాలు

గతంలో బిహార్‌లో 2005 ఎన్నికల తర్వాత ఏ పార్టీకీ మెజారిటీ రాని పరిస్థితుల్లో అప్పటి గవర్నర్ బూటాసింగ్ అసెంబ్లీని రద్దు చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే కూటమి (73), అన్నాడీఎంకే కూటమి (53) తమలో తాము భీష్మించుకుని కూర్చోవడం వల్ల ప్రతిష్టంభన ఏర్పడింది. వీరంతా కలిస్తే 121 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు, లేదా ఎవరైనా విజయ్‌కు మద్దతు ప్రకటించాల్సి ఉంటుంది.

**రాజకీయాల్లోకి రావడం ఎవరైనా చేయవచ్చు, కానీ రాజ్యాంగ నిబంధనలు తెలుసుకోవడం కనీస బాధ్యత. డబ్బు, మందబలంతో గెలవవచ్చు కానీ, చట్టసభలను నడపడం కేవలం అంకెలాట మీద మాత్రమే ఆధారపడి ఉండదు. ఇప్పటికైనా టీవీకే అధినేత విజయ్ విమర్శలపై దృష్టి పెట్టకుండా, తనకు అవసరమైన మద్దతు లేఖలను సమీకరించి గవర్నర్‌కు సమర్పించడమే ఉత్తమ మార్గం. అప్పుడే ఈ రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడుతుంది.**

# బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ శకం

- రాష్ట్ర సీఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సీఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితరులు హాజరు






**కోల్‌కతా, మే 8:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం. తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపుర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# కేరళం సీఎం రేసులో కేసీ వేణుగోపాల్




## పార్టీ అధ్యక్షుడికి పరిశీలకుల నివేదిక

**న్యూఢిల్లీ, మే 8:** కేరళంలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. ఈ రేసులో లోక్‌సభ ఎంపీ కేసీ వేణుగోపాల్ ముందున్నారని తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్‌లు తమ నివేదికను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించినట్టు పార్టీ వర్గాలు శుక్రవారంనాడు తెలిపాయి. పార్టీకి ఎన్నికైన ఎమ్మెల్యేలు, కూటమి భాగస్వాములు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీ తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థుల రేసులో కేసీ వేణుగోపాల్‌తో పాటు గత అసెంబ్లీలో విపక్ష నేత వీడి సతీశన్, వెటన్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల పోటీ పడ్డారు. అయితే పార్టీ అధిష్టానానికి అత్యంత విశ్వసనీయుడిగా పేరున్న 63 ఏళ్ల కేసీ వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నట్టు చెబుతున్నారు. ఆయనను తదుపరి సీఎంగా అధిష్టానం ప్రకటిస్తే ఎంపీ స్థానానికి ఆయన రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే వేణుగోపాల్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. యూడీఎఫ్ విజయానికి నిజమైన వ్యూహకర్త ఆయనేనని, ఆయనను నాయకన్, హీరో అని చిత్రీకరిస్తూ పార్టీ కార్యాలయం వెలుపల పోస్టర్లు కూడా వెలిసాయి.


# హంటావైరస్‌తో భారత్‌కు ముప్పు లేదు

- ఎన్ఐవీ భరోసా
- ఎలుకలు ఉన్న ప్రాంతాల పట్ల జాగ్రత్త అవసరం
- మరిన్ని కేసులు వచ్చే ఛాన్స్ ఉందన్న డబ్ల్యూహెచ్‌వో

**న్యూఢిల్లీ/పుణె, మే 8:** ఎంవీ హిండియస్ అనే క్రూజ్ నౌకలో హంటావైరస్ వెలుగుచూడటం, అందులో ఇద్దరు భారతీయులు ఉండటంతో దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆందోళనలపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ) స్పష్టతనిచ్చింది. ఈ వైరస్ వల్ల భారత్‌కు తక్షణ ముప్పు ఏమీ లేదని ఎన్ఐవీ డైరెక్టర్ నవీన్ కుమార్ వెల్లడించారు. ఈ వైరస్ అక్కడక్కడ కనిపిస్తున్నప్పటికీ, ఇది సామూహికంగా వ్యాప్తి చెందుతుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని ఆయన స్పష్టం చేశారు. హంటావైరస్ గురించి నవీన్ కుమార్ వివరిస్తూ.. ఇది కొవిడ్ లేదా ఇన్‌ఫ్లుయెంజా వంటి వైరస్ కాదని పేర్కొన్నారు. ఆసియా, ఐరోపా దేశాల్లో కనిపించే ఈ రకం వైరస్‌లు మానవుల నుంచి మానవులకు సంక్రమించడం చాలా అరుదని చెప్పారు. కేవలం దక్షిణ అమెరికాలో కనిపించే 'ఆండెస్' వంటి కొన్ని జాతుల్లో మాత్రమే మానవుల మధ్య వ్యాప్తి జరిగినట్లు రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఈ వైరస్ సోకిన ఒకటి నుంచి ఐదు వారాల తర్వాత లక్షణాలు బయటపడతాయని, ప్రాథమికంగా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. దేశంలో ఇటువంటి వైరస్‌లను గుర్తించేందుకు సరిపడా ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని ఎన్ఐవీ తెలిపింది. ముఖ్యంగా నౌకలు, గిడ్డంగులు, స్టోరేజీ కేంద్రాలు, గాలి ప్రసరణ తక్కువగా ఉండే ప్రదేశాల్లో పనిచేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించింది. ఎలుకలు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు.

### డబ్ల్యూహెచ్‌వో అంచనా

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ స్పందిస్తూ.. హంటావైరస్ వల్ల ప్రజారోగ్యానికి కలిగే ముప్పు ప్రస్తుతానికి తక్కువగానే ఉన్నట్లు అంచనా వేస్తున్నామన్నారు. అయితే వైరస్ పొదిగే కాలం ఎక్కువగా ఉన్నందున భవిష్యత్తులో మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి మరియా వాన్ మాట్లాడుతూ, ఈ వైరస్ వ్యాప్తిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.






# తమిళనాడులో విజయ్‌కు లైన్ క్లియర్

## సంఖ్యా బలం రెడీ


**సంఖ్యా బలం ఇలా..**

| | |
|---|---|
| టీవీకే | : 107 |
| కాంగ్రెస్ | : 5 |
| సీపీఐ | : 2 |
| సీపీఎం | : 2 |
| వీసీకే | : 2 |

**చెన్నై:** తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుపై తలెత్తిన ఉత్కంఠకు తెరపడనుంది. తగినంత సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ ఆర్లేకర్‌ను మరోసారి విజయ్ కలుసుకోనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. వీసీకే, సీపీఎం, సీపీఎం పార్టీలు టీవీకేకు మద్దతు ప్రకటించాయని, మద్దతు లేఖలు తీసుకుని గవర్నర్‌ను కలుస్తారని ఆ వర్గాలు వెల్లడించాయి. బుధ, గురువారాల్లో గవర్నర్‌ను విజయ్ కలిశారు. అయితే సంఖ్యాబలంతో రావాలని గవ్నరర్ సూచించడంతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటులో జాప్యం తలెత్తింది. టీవీకే బలంపరంగా చూస్తే ఆ పార్టీకి విజయ్ గెలిచిన రెండు నియోజకవర్గాలతో సహా 108 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ప్రకటించడంతో ఆ బలం 113కు చేరింది. టీవీకే బలనిరూపణకు మరో ఆరు సీట్లు అవసరం. టీవీకే భవితవ్యాన్ని నిర్దేశించే బలం వీసీకే, సీపీఐ, సీపీఎం చేతుల్లో ఉంది. వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఈ పార్టీలు టీవీకేతో జతకడితే సింపుల్ మెజారిటీతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమవుతోంది. ఈ నేపథ్యంలో సీపీఐ వర్కింగ్ కమిటీ, సీపీఎం రాష్ట్ర కమిటీ టీవీకేకు మద్దతు ప్రకటించినట్టు తెలుస్తోంది. వీసీకేకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా మద్దతు ప్రకటించినట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన ఈ మూడు పార్టీలు తుది ప్రకటన చేయనున్నాయి.

### శనివారం 11 గంటలకు ప్రమాణస్వీకారం

తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే (ఎంఖ) ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగగమైంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిసారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.




# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

## నేడు తొలితరం తెలుగు నటి కొమ్మూరి పద్మావతీదేవి వర్ధంతి


తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎంపీపీసీ స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమకుర్చారు.

అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ డంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# పద కవితా పితామహుడు అన్నమాచార్యుడు

## నేడు అన్నమాచార్య జయంతి



దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 - ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది.

క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి - లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా ''అన్నమయ్య'' అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", ''అన్నయ్య'', "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు.

అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి.

"సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వాఙ్మయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# శిఖర సమానుడు టెన్సింగ్.. హిమగిరిపై చెరగని ముద్ర

## నేడు టెన్సింగ్ నార్కే వర్ధంతి

ప్రకృతి వైవిధ్యంలో పర్వతాలు అత్యంత గంభీరమైనవి. భూమి మీద అత్యంత ఎత్తైన ప్రాంతంగా వెలుగొందుతున్న హిమాలయాల్లోని ఎవరెస్ట్ శిఖరం అధిరోహణ అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు, అది మానవ సంకల్పానికి, సాహసానికి, ఓర్పుకు ఒక అగ్నిపరీక్ష. మే 9వ తేదీన ప్రపంచ ప్రఖ్యాత పర్వతారోహకుడు టెన్సింగ్ నార్కే వర్ధంతి సందర్భంగా, ఈ సాహస యాత్ర వెనుక ఉన్న కష్టనష్టాలను లోతుగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.

### జార్జ్ ఎవరెస్ట్ నుంచి హిల్లరీ వరకు..

సముద్ర మట్టానికి 8848.86 మీటర్ల ఎత్తులో చైనా-నేపాల్ సరిహద్దుల్లో సగర్వంగా నిలిచిన ఈ శిఖరాన్ని నేపాలీలు 'సగరమత' అని, టిబెటన్లు 'చోమోలున్మా' అని పిలుచుకుంటారు. 1830-43 మధ్య భారత సర్వేయర్ జనరల్‌గా పనిచేసిన సర్ జార్జ్ ఎవరెస్ట్





చేసిన కృషికి గుర్తింపుగా దీనికి 'ఎవరెస్ట్' అని పేరు పెట్టారు. పర్వతారోహణ చరిత్రలో 1953, మే 29న షెర్పా టెన్సింగ్ నార్కే మరియు ఎడ్మండ్ హిల్లరీ తొలిసారిగా ఈ అజేయమైన శిఖరాన్ని అధిరోహించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు.

### 'డెత్ జోన్'లో పోరాటం

పర్వతారోహణ అనేది బయటకు ఆకర్షణీయంగా కనిపించినా, ఆచరణలో అది ప్రాణాంతకమైన ప్రక్రియ. ముఖ్యంగా 8,000 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తును 'డెత్ జోన్' (మృత్యు వలయం) అని పిలుస్తారు. ఇక్కడ వాతావరణంలో ఆక్సిజన్ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. గంటకు 200 మైళ్ల వేగంతో వీచే గాలులు, మైనస్ 60 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయే ఉష్ణోగ్రతలు పర్వతారోహకులను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. సెరిబ్రల్ ఎడెమా (మెదడులో వాపు), పల్మనరీ ఎడెమా (ఊపిరితిత్తుల్లో నీరు చేరడం) వంటి సమస్యలు క్షణాల్లో ప్రాణాలు తీయగలవు.

### మంచులోనే శాశ్వత నిద్ర

గణాంకాల ప్రకారం ఇప్పటివరకు ఎవరెస్ట్ యాత్రలో 306 మందికి పైగా మరణించారు. అక్కడి మృతదేహాలను కిందికి తీసుకురావడం అసాధ్యం కావడంతో, అనేక పార్థివ దేహాలు ఆ మంచులోనే ఉండిపోయాయి. కొన్ని మృతదేహాలు ఇతర పర్వతారోహకులకు దారి గుర్తులుగా మారిపోయాయంటే అక్కడి పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇన్ని ప్రమాదాలు ఉన్నప్పటికీ భారత్ నుండి బచేంద్రి పాల్, మాలావత్ పూర్ణ వంటి వారు ఈ శిఖరాగ్రాన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి రికార్డు సృష్టించారు.

### ఖరీదైన సాహసం

ఎవరెస్ట్ యాత్ర శారీరకంగానే కాదు, ఆర్థికంగా కూడా చాలా ఖరీదైనది. ఒక వ్యక్తి ఈ శిఖరాన్ని అధిరోహించాలంటే దాదాపు 65,000 డాలర్లు (సుమారు రూ. 54 లక్షలు) ఖర్చు అవుతుంది. ఇందులో అనుమతి రుసుము, శిక్షణ, పరికరాలు, షెర్పాల సహాయం కలిసి ఉంటాయి. యాత్ర మొత్తం సుమారు 60 రోజుల పాటు సాగుతుంది. కేవలం బేస్ క్యాంప్‌కు చేరుకోవడానికే 19 రోజులు పడుతుంది.

టెన్సింగ్ నార్కే వంటి మహానుభావులు వేసిన బాటలో నేడు వేలమంది సాహసికులు ప్రయాణిస్తున్నారు. పర్వతారోహణ అనేది కేవలం ఒక శిఖరాన్ని ఎక్కడం కాదు, అది మనలోని భయాన్ని జయించడం. ఈ సాహస క్రీడలో రాణించాలనుకునే యువతకు ప్రభుత్వం సరైన శిక్షణ, ఆర్థిక సాయం అందిస్తే మరిన్ని విజయాలు సాధ్యమవుతాయి. టెన్సింగ్ నార్కే వర్ధంతి సందర్భంగా ఆ సాహస వీరులందరికీ నివాళులర్పిస్తూ, యువతలో ఈ క్రీడ పట్ల అవగాహన పెంచుదాం.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

## నూతన ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బెజ్జంకి:** నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన తోట తిరుపతి ని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, గ్రామాల నూతన సర్పంచులు , మాజీ సర్పంచ్లు, మాజీ ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్, మండల నాయకులు గుర్రాల బాల నరసింహారెడ్డి ,బైర సంతోష్, పర్ష సంతోష్ , సంపత్ రెడ్డి, తిరుపతి, జెట్టి రమేష్, శరత్, రాజిరెడ్డి, మచ్చ కుమార్, కర్రావుల సందీప్, బోనాల మల్లేశం, ఎలిగే సతీష్ లింగాల శ్రీనివాస్, బొనగం రమేష్ గుబిరె కిషన్ మాజీ సర్పంచ్ రావుల నరసయ్య, రొడ్డ మల్లేశం, పూర్మ నారాయణరెడ్డి, బండి వేణు యాదవ్, కొంకటి రాములు, నరసింగం, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షా లతో ఇ బ్బందులు పడుతున్న రైతులు ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి



**గన్నేరువరం:** గన్నేరువరం మండలంలో గురువారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సిపిఐ భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో అన్నదాతలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వివిధ గ్రామాలలో నీ సెంటర్లలో తడిసి ముద్దయిందని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చాలా కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం నిలువలు పేరుకుపోతున్నాయని మరియు సెంటర్లకు లారీలు రాక అవస్థలు పడుతున్నరు అని ఆవేదన చెందారు రానున్న రోజుల్లో అకాల వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ పదేపదే చెప్పుతుందని రైతులకు టార్పన్ పరదలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నికి విజ్ఞప్తి చేశారు సివిల్ సప్లై అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో తు కం వేగవంతం చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చోక్కల శ్రీశైలం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల అంజిరెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి మండల నాయకులు నయుం నృత కొమరయ్య సాగర్ రెడ్డి రంగనావేణి మల్లయ్య మూల సతీష్ రెడ్డి మల్లయ్య ముచ్చంతల నరసింహారెడ్డి బోయిని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**కొలిపాక రాజు బిజేపి మండల అధ్యక్షులు**



**బెజ్జంకి:** బెజ్జంకి మండల బీజేపీ అధ్యక్షులు కొలిపాక రాజు కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడం బాధాకరమన్నారు. పార్టీ కార్యకర్తలు సహనం పాటించాలని, అయితే బీజేపీ నాయకుల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందన్నారు.చర్యలకు ప్రతీ చర్య ఉంటుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసన తెలిపారు.

## తిరుమలాయపాలెంలో 'ప్రజా దర్బార్'

**తిరుమలాయపాలెం:** పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' శనివారం మండల కేంద్రంలో జరగనుంది. మధ్యాహ్నం 3:00 గంటల నుంచి తిరుమలాయపాలెం క్లస్టర్ పరిధిలోని ప్రజల వినతులు స్వీకరించేందుకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అధికారులు ఏర్పాట్లు చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి : భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, గృహజ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. హాజరుకావాల్సిన గ్రామాలు : ఈ ప్రజా దర్బార్‌కు తిరుమలాయపాలెం క్లస్టర్ పరిధిలోని తిరుమలాయపాలెం, బాలాజీనగర్ తండా, వెదుళ్ళచెర్వు, కేశవాపురం, పిండిప్రోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తాళ్ళచెరువు, తిమ్మక్కపేట, అజ్మీరతండా, దమ్మాయిగూడెం, తెట్టెలపాడు, తిప్పారెడ్డిగూడెం, పడమటితండా, హైదర్సాయిపేట 15 గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావాలని అధికారులు సూచించారు. సద్వినియోగం చేసుకోవాలి : క్లస్టర్ పరిధిలోని ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

# ఉపాధి భరోసా



• ఎండల్లో కూలీలకు అండగా ఎమ్మెల్యే జారె



**దమ్మపేట:**

దమ్మపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కోమాల చెరువులో నిర్వహించిన రైతు వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై రైతులు, ఉపాధిహామీ కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం గ్రామీణ పేదలకు అండగా నిలుస్తోందని, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ గ్రామాభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధిహామీ కూలీలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు మజ్జిగ పంపిణీ చేసి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం స్థానిక రైతువేదికలో నిర్మాణం పూర్తై అందుబాటులోకి వచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన పేద కుటుంబాలకు పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరగాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బీఆర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఆంగోతు బాలాజీ, చిన్నశెట్టి గోపి, డీఈఎల్ కృష్ణ, ఏఈఈ కృష్ణ, ఏఈఈ గోపాల్‌రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మల రాజకీయ ప్రస్థానానికి ఘనంగా 40 వసంతాల వేడుకలు



**సత్తుపల్లి:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రవేశం చేసి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన రాజకీయ పుట్టినిల్లైన సత్తుపల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ తుమ్మల అభిమాన వారోత్సవాలు స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ, "సత్తుపల్లి ప్రజల రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేం. మంత్రి తుమ్మల ఏ శాఖలో ఉన్నా, ఏ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినా ఆయన ధ్యాస, శ్వాస ఎప్పుడూ సత్తుపల్లి అభివృద్ధి పైనే ఉంటుంది" అని పేర్కొన్నారు. సమావేశంలో గత 40 ఏళ్లుగా తుమ్మలతో కలిసి రాజకీయ ప్రయాణం సాగించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన ఏఐ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. 40 వసంతాల వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



## చాపల విందు

**అశ్వారావుపేటలో కొత్త హోటల్ ప్రారంభం**

**అశ్వారావుపేట:**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో జంగారెడ్డిగూడెం రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన "రాజు చాపల పులుసు నలభీమ విందు" హోటల్‌ను స్థానిక యువ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట మండల యువ నాయకుడు జూపల్లి ప్రమోద్, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు తుమ్మ రాంబాబు, టౌన్ యూత్ నాయకులు నక్క సత్యనారాయణ, సూరపనేని ఫణి, పసుపులేటి ఫణింద్ర (నాని), మునుకోటి శ్రీనివాసరావు, స్థానిక యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూపల్లి ప్రమోద్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు కొత్త వ్యాపారాలను ప్రోత్సహించాలని కోరారు. హోటల్‌లో అందించే ప్రతి వంటకం రుచికరంగా, నాణ్యతతో ఉండాలని సూచించారు. ప్రజల ఆదరణతో వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ప్రజల మధ్యే ఎమ్మెల్యే జారే

**శుభకార్యాలు, ప్రజా కార్యక్రమాల్లో విస్తృత పర్యటన**

**అశ్వారావుపేట:**



అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం విస్తృతంగా పర్యటిస్తూ పలు ప్రజా ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వివిధ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ముందుగా దమ్మపేట మండలం గండుగులపల్లి రైతువేదికలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అనంతరం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల ఘనంగా నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన గ్రామపంచాయతీ కార్మికులు, మండల అధికారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి అందరి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలో పానకాల చిట్టిబాబు, పానకాల సత్యనారాయణ కుటుంబాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే, అనంతరం అశ్వారావుపేట మండలం గాండ్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ అలీబాబు కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాండ్ర నారాయణ రావు సతీమణి లలితాదేవి మరణంతో నిర్వహించిన దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# చెన్నై వీధుల్లో సీఎస్‌కే స్టార్ల సందడి

**ఆటోలో షికారు.. పిల్లలతో గల్లీ క్రికెట్**

**చెన్నై, మే 8 :** ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఉన్న అభిమానమే ప్రత్యేకం. తాజాగా ఆ జట్టుకు చెందిన యువ విదేశీ ఆటగాళ్లు డెవాల్డ్ బ్రెవిస్, నూర్ అహ్మద్ చెన్నై నగర వీధుల్లో చేసిన సందడి అభిమానులను ఆకట్టుకుంటోంది. స్టార్ క్రికెటర్ల హంగులు పక్కనపెట్టి సామాన్యుల్లా నగరాన్ని చుట్టేస్తూ అభిమానులతో కలిసిపోయారు. మ్యాచ్‌ల మధ్యలో దొరికిన విరామ సమయంలో ఈ ఇద్దరు ఆటగాళ్లు ఖరీదైన కార్లను వదిలేసి ఆటో రిక్షాలో ప్రయాణించారు. చెన్నై వీధుల్లో ఆటోలో కనిపించిన వారిని చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు. స్థానిక సంస్కృతిని ఆస్వాదిస్తూ వారు చేసిన ఈ ప్రయాణం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అక్కడితో ఆగకుండా ఓ స్థానిక మైదానానికి వెళ్లిన బ్రెవిస్, నూర్ అహ్మద్ అక్కడ క్రికెట్ ఆడుతున్న చిన్నారులతో కలిసి గల్లీ క్రికెట్ ఆడారు. చిన్నారులు బౌలింగ్ చేయగా బ్రెవిస్ సరదాగా షాట్లు ఆడుతూ అలరించాడు. అభిమానులతో చేతులు కలుపుతూ, ఫొటోలు దిగుతూ ఇద్దరూ సందడి చేశారు. తమ అభిమాన ఆటగాళ్లు ఇలా సాధారణ ప్రజల మధ్య కలిసిపోవడంతో సీఎస్‌కే అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు, ఫొటోలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



# కోహ్లీ సలహానే అస్త్రంగా మార్చిన ప్రిన్స్ యాదవ్

**లక్నో, మే 8 :** ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ అందరి దృష్టిని ఆకర్షించాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కేవలం రెండు బంతుల్లోనే డకౌట్ చేయడంతో ఈ యువ బౌలర్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ అనంతరం ప్రిన్స్ చెప్పిన విషయాలు అభిమానులను మరింత ఆశ్చర్యానికి గురిచేశాయి. లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ సున్నాకే ఔటవడం గత తొమ్మిదేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2017లో కోల్‌కతా జట్టుపై కోహ్లీ డకౌట్ అయ్యాడు. ఏకనా స్టేడియంలో ప్రిన్స్ యాదవ్ వేసిన వేగవంతమైన ఇన్‌స్వింగర్‌కు కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడిన ప్రిన్స్ యాదవ్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. "గత మ్యాచ్ అనంతరం విరాట్ భయ్యా నాతో మాట్లాడారు. పిచ్‌పై బంతి సీమ్ అవుతున్నప్పుడు లెంగ్త్ మార్చకుండా ఒకే ప్రాంతంలో క్రమంగా బౌలింగ్ చేయాలని సూచించారు. ఈ రోజు అదే సలహాను పాటించాను. ఆయన చెప్పినట్టుగానే బంతులు వేయడంతో వికెట్ దక్కింది" అని తెలిపాడు. ప్రిన్స్ మాటలు ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. గురువు ఇచ్చిన సలహానే శిష్యుడి ఆయుధంగా మారి చివరకు అదే కోహ్లీ వికెట్‌కు కారణమవడం విశేషంగా మారింది.

# వైభవ్‌పై ఇంగ్లండ్ దిగ్గజాల ప్రశంసలు



**లండన్, మే 8 :** టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అరుదైన రికార్డులు సృష్టిస్తూ ఐపీఎల్‌లో బౌలర్లకు భయంకరంగా మారాడు. తాజాగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు కూడా వైభవ్ ఆటపై ప్రశంసల వర్షం కురిపించడం విశేషంగా మారింది. 'స్టిక్ టు క్రికెట్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ ఫిల్ టఫ్నెల్ మాట్లాడుతూ.. వైభవ్ ఇదే ఫామ్ కొనసాగిస్తే 21 ఏళ్లకే అన్ని రికార్డులు సాధించి, భారీగా సంపాదించి రిటైర్ అయ్యే స్థాయికి చేరుకుంటాడని సరదాగా వ్యాఖ్యానించాడు. అతడి దూకుడు బ్యాటింగ్ చూస్తుంటే ప్రపంచ స్థాయి బౌలర్లకే భయం వేసేలా ఉందని చెప్పాడు. ఇక భారత ఆటగాళ్లపై తరచూ విమర్శలు చేసే మైఖేల్ వాన్ కూడా వైభవ్‌ను కొనియాడటం ఆసక్తికరంగా మారింది. క్రిస్ గేల్ లాంటి విధ్వంసకర ఆటగాడు కెరీర్ మధ్యలో 30 బంతుల్లో సెంచరీ చేస్తే.. వైభవ్ మాత్రం చిన్న వయసులోనే 35 బంతుల్లో శతకం బాదాడని ప్రశంసించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే 37 సిక్సర్లు కొట్టి బౌలర్లపై ఆధిపత్యం చాటుతున్నాడని పేర్కొన్నాడు. మరో మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ కూడా వైభవ్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ సిక్సర్ల హిట్టర్‌గా అభివర్ణించాడు. డేవిడ్ లాయిడ్ సహా పలువురు మాజీ ఆటగాళ్లు కూడా వైభవ్ ప్రతిభను కొనియాడారు. మొత్తంగా ఇంగ్లండ్ దిగ్గజాలంతా ఒకే వేదికపై భారత యువ ఆటగాడిని ప్రశంసించడం ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఫిన్ అలెన్ విధ్వంసం!



## కేవలం 47 బంతుల్లో అజేయ సెంచరీతో చెలరేగిన ఫిన్ అలెన్

- ఢిల్లీపై 8 వికెట్ల తేడాతో కేకేఆర్ ఘన విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 142 పరుగులకే పరిమితమైన క్యాపిటల్స్
- 34 బంతులు మిగిలి ఉండగానే కోల్‌కతా లక్ష్య ఛేదన
- బౌలింగ్‌లో సత్తా చాటిన కార్తీక్ త్యాగి, అనుకుల్ రాయ్



ఢిల్లీ (మనసులో మాట): ఐపీఎల్ లో భాగంగా శుక్రవారం అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ పై కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న కేకేఆర్ వ్యూహం ఫలించింది. బ్యాటింగ్, బౌలింగ్ లో సమష్టిగా రాణించి ఏకంగా 8 వికెట్ల తేడాతో ఢిల్లీని చిత్తు చేసింది. కేకేఆర్ ఆటగాడు ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగి అజేయ సెంచరీతో జట్టుకు ఒంటిచేత్తో విజయాన్ని అందించాడు.

**తడబడ్డ ఢిల్లీ..**

మొదట బ్యాటింగ్ కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కు కేకేఆర్ బౌలర్లు చుక్కలు చూపించారు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ పతుమ్ నిస్సాంక 29 బంతుల్లో 50 పరుగులతో ఆకట్టుకోగా.. చివర్లో అశుతోష్ శర్మ 28 బంతుల్లో 39 పరుగులు, కేఎల్ రాహుల్ 14 బంతుల్లో 23 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. కోల్ కతా బౌలర్లలో కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా.. అనుకుల్ రాయ్ 31 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. కామెరూన్ గ్రీన్ కు 1 వికెట్ దక్కింది.

**అలెన్ సుడిగాలి ఇన్నింగ్స్..**



స్వల్ప లక్ష్య ఛేదనలో కోల్ కతా ఎక్కడా తడబడలేదు. ఓపెనర్ ఫిన్ అలెన్ ఢిల్లీ బౌలర్లపై సుడిగాలిలా విరుచుకుపడ్డాడు. కేవలం 47 బంతుల్లోనే అజేయంగా 100 పరుగులు సాధించి ఢిల్లీ ఆశలపై నీళ్లు చల్లాడు. అతడికి తోడుగా కామెరూన్ గ్రీన్ 27 బంతుల్లో 33 పరుగులతో నాటౌట్ గా నిలిచి విజయానంతరమే పెవిలియన్ కు చేరాడు. అజింక్య రహానే 9 బంతుల్లో 13 పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ కు మాత్రమే 1 వికెట్ దక్కింది. ముఖేష్ కుమార్ 0.2 ఓవర్లు బౌలింగ్ చేసి 7 పరుగులు ఇవ్వగా, లుంగీ ఎంగిడి 2 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చాడు. ఫుల్ జోష్ లో ఆడిన కేకేఆర్ మరో 34 బంతులు మిగిలి ఉండగానే 14.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 147 పరుగులు సాధించి దర్జాగా విజయం సాధించింది.

# పీఎల్‌లో బౌలర్లకు చుక్కలు

**అత్యంత ఖరీదైన స్పెల్స్ ఇవే!**



**ముంబై, మే 8 :** ఐపీఎల్ 2026 సీజన్‌లో బ్యాటర్లు విధ్వంసం సృష్టిస్తూ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికే టోర్నీ 50 మ్యాచ్‌ల మైలురాయిని దాటేసిన నేపథ్యంలో భారీ స్కోర్లు సాధారణంగా మారిపోయాయి. ముఖ్యంగా కొందరు స్టార్ బౌలర్లు ఒకే మ్యాచ్‌లో భారీగా పరుగులు సమర్పించుకుని చెత్త రికార్డులు మూటగట్టుకున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక పరుగులు ఇచ్చుకున్న టాప్-5 బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్‌కు చెందిన ముగ్గురు బౌలర్లు ఉండటం విశేషం. జాబితాలో అగ్రస్థానంలో పంజాబ్ కింగ్స్ పేసర్ జేవియర్ బార్ట్లెట్ నిలిచాడు. ఏప్రిల్ 25న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు తన నాలుగు ఓవర్లలో ఏకంగా 69 పరుగులు ఇచ్చాడు. ఆ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ అజేయంగా 152 పరుగులతో చెలరేగడంతో బార్ట్లెట్ బౌలింగ్ పూర్తిగా తేలిపోయింది. రెండో స్థానంలో టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో ఏప్రిల్ 28న జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 68 పరుగులు ఇచ్చి కేవలం ఒక వికెట్ మాత్రమే తీశాడు. స్వదేశీ మైదానంలోనే అతడు భారీగా పరుగులు సమర్పించుకోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. మూడో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్ సాకిబ్ హుస్సేన్ నిలిచాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు నాలుగు ఓవర్లలో 62 పరుగులు ఇచ్చాడు. ఈ సీజన్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించిన సాకిబ్, పంజాబ్ బ్యాటర్ల దాడికి తట్టుకోలేకపోయాడు. నాలుగో స్థానంలో మరో పంజాబ్ కింగ్స్ బౌలర్ మార్కో యాన్సెన్ ఉన్నాడు. మే 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 61 పరుగులు ఇచ్చాడు. ఆ మ్యాచ్‌లో పంజాబ్ ఓటమికి బౌలర్ల వైఫల్యమే ప్రధాన కారణంగా మారింది. ఐదో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ ప్రఫుల్ హింగే ఉన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో ఏప్రిల్ 18న జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 60 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఐదుగురు బౌలర్లు ఒక్క ఇన్నింగ్స్‌లో 60కిపైగా పరుగులు ఇచ్చుకోవడం టీ20ల్లో బ్యాటర్ల ఆధిపత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# హనీ ట్రాప్ ప్రమాదంపై అప్రమత్తం

**ఐపీఎల్ ఆటగాళ్లకు బీసీసీఐ హెచ్చరిక..**




**ముంబై, మే 8 :** ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఆటగాళ్లు, జట్టు సిబ్బందికి భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక హెచ్చరిక జారీ చేసింది. హనీ ట్రాప్ ఘటనలు జరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ అన్ని ఫ్రాంచైజీలకు ప్రత్యేక మార్గదర్శకాలను పంపించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పంపిన లేఖలో ఆటగాళ్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హోటల్ గదుల్లోకి అనుమతి లేని వ్యక్తులను తీసుకురావద్దని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆటగాళ్లపై సస్పెన్షన్ సహా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

ఏడు పేజీల మార్గదర్శకాల లేఖను అన్ని జట్లకు పంపినట్లు సమాచారం. ఆటగాళ్లు, సిబ్బందిపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ బృందంలో బీసీసీఐ మరియు ఐపీఎల్ ఆపరేషన్స్ విభాగాల సభ్యులు ఉంటారు. హోటల్ గదుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని బీసీసీఐ తెలిపింది. అనుమతి లేని వ్యక్తులు కనిపిస్తే సంబంధిత ఆటగాడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అవసరమైతే సస్పెండ్ చేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. టీమ్ సభ్యుల గదుల్లోకి ఇతరులను అనుమతించబోమని బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. హోటల్ బయటకు వెళ్లే ముందు ఆటగాళ్లు సెక్యూరిటీ లైజన్ అధికారి లేదా టీమ్ ఇంటిగ్రిటీ అధికారికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. హోటల్ పరిసరాల్లో తిరగాలన్నా టీమ్ మేనేజర్ అనుమతి తప్పనిసరి చేశారు. ఐపీఎల్ అవినీతి నిరోధక మరియు భద్రతా విభాగం సమర్పించిన నివేదికలో డగౌట్లు, బస్సులు, హోటళ్ల వద్ద ఆటతో సంబంధం లేని వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా అవినీతి నిరోధక విభాగం నివేదిక అందిన విషయాన్ని ధృవీకరించారు. ప్రస్తుతం ఈ అంశం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.




## ‘సతీ లీలావతి’ ఎలా ఉందంటే?

**హైదరాబాద్, మే 8 :** వివాహం తర్వాత కొంత విరామం తీసుకున్న లావణ్య త్రిపాఠి నటించిన తాజా కుటుంబ కథా చిత్రం ‘సతీ లీలావతి’ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భార్యాభర్తల మధ్య పెరుగుతున్న దూరాలు, అపార్థాలు, భావోద్వేగాల నేపథ్యంలో దర్శకుడు తాతినేని సత్య ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో ఇప్పుడు చూద్దాం. కథ విషయానికి వస్తే.. ప్రముఖ దర్శకురాలు లీలావతి చిన్ననాటి భయాలతో మానసికంగా ఇబ్బంది పడుతూ ఉంటుంది. సైకాలజిస్ట్ రామ్ సేతు సహాయంతో ఆ సమస్యల నుంచి బయటపడిన ఆమె, చివరకు అతడినే ప్రేమించి వివాహం చేసుకుంటుంది. కానీ పెళ్లైన కొన్నేళ్ల తర్వాత సేతు మరో మహిళతో ప్రేమలో ఉన్నానని చెప్పి విడాకులు కోరుతాడు. దీంతో లీలావతి తీసుకున్న నిర్ణయం వారి జీవితాలను ఎలా మార్చింది? చివరకు ఈ దంపతుల బంధం ఏ దిశగా వెళ్లింది? అనేదే సినిమా ప్రధాన కథ. సినిమాలో లావణ్య త్రిపాఠి నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆమె నటన సహజంగా అనిపిస్తుంది. భర్తతో సంబంధం దెబ్బతిన్న మహిళ పాత్రలో మంచి అభినయం కనబరిచారు. దేవ్ మోహన్ తన పాత్ర పరిధిలో నటించాడు. నరేష్, పవిత్ర లోకేష్, సప్తగిరి తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు. దర్శకుడు చెప్పాలనుకున్న అంశం మంచిదే అయినప్పటికీ, కథనంలో కొత్తదనం లేకపోవడం సినిమాకు పెద్ద లోపంగా మారింది. మొదటి భాగం కొంతవరకు ఆసక్తికరంగా సాగినా, రెండో భాగంలో కథ గందరగోళంగా మారుతుంది. అవసరం లేని ట్రాక్స్, బలహీనమైన మలుపులు సినిమాను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా హాస్య సన్నివేశాలు ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. సాంకేతికంగా చూస్తే సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు బలం చేకూర్చింది. ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకుంటుంది. నిర్మాణ విలువలు బాగున్నాయి.

## జ్యోతి రాయ్ మెరుపులు

**హైదరాబాద్, మే 8 :** బుల్లితెర నటి జ్యోతి రాయ్ మరోసారి తన గ్లామర్ ఫొటో షూట్‌తో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది. ‘గుప్పెడంత మనసు’ ధారావాహిక ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ అందాల నటి, ఇప్పుడు వెబ్ సిరీస్‌లు మరియు సినిమాలతో బిజీగా మారింది. నటనతో పాటు తన అందంతోనూ అభిమానులను ఆకట్టుకుంటున్న జ్యోతి రాయ్ తాజా ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా పూల డిజైన్ గౌనులో జ్యోతి చేసిన ఫొటో షూట్ అభిమానులను కట్టిపడేస్తోంది. సహజమైన అందం, స్టైలిష్ లుక్‌తో ఆమె ఇచ్చిన పోజులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చిరునవ్వుతో కనిపించిన ఆమె ఫొటోలకు అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ‘గుప్పెడంత మనసు’ ధారావాహికలో రిషి తల్లి జగతి పాత్రలో నటించిన జ్యోతి రాయ్, తన అద్భుత నటనతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. వయసుకు మించిన పాత్రలో ఎంతో సహజంగా నటించి ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ధారావాహికలకు దూరంగా ఉంటూ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో ప్రధాన పాత్రలు పోషిస్తోంది. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటించిన ‘కిల్లర్’ చిత్రం కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఇక తాజా ఫొటో షూట్‌తో మరోసారి అభిమానులను అలరిస్తూ సామాజిక మా ఓధ్యమాల్లో ట్రెండింగ్‌గా మారింది.






## ఎన్టీఆర్ న్యూ లుక్ వైరల్..

### మాస్ అవతార్‌లో యంగ్ టైగర్ అదుర్స్


**హైదరాబాద్, మే 8 :** యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు సంబంధించిన కొత్త ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ పంచుకున్న ఈ నలుపు-తెలుపు చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో ఎన్టీఆర్ పూర్తిగా కొత్త స్టైల్‌లో కనిపించడంతో అభిమానులు ఫిదా అవుతున్నారు. తడిసిన జుట్టు, ట్రిమ్ చేసిన గడ్డం, నోటిలో టూత్‌పిక్‌తో ఎంతో ఇంటెన్స్ మాస్ లుక్‌లో ఎన్టీఆర్ కనిపించాడు. గత చిత్రాలతో పోలిస్తే మరింత సన్నగా, స్టైలిష్‌గా మారిన ఆయన రూపం ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫొటోను పంచుకున్న తమన్ కూడా ఎన్టీఆర్ స్టైల్‌పై ప్రశంసలు కురిపించినట్లు తెలుస్తోంది. అభిమానులు అయితే ఈ లుక్ చూసి “ఇదే అసలైన మాస్ అవతార్” అంటూ కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆయన ఫిజిక్‌లో వచ్చిన మార్పు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇక ఈ కొత్త లుక్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించబోతున్న ‘డ్రాగన్’ చిత్రం కోసమేనన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరోలు పవర్‌ఫుల్, రఫ్ అండ్ రా స్టైల్‌లో కనిపిస్తుంటారు. ఎన్టీఆర్ తాజా రూపం కూడా అదే తరహాలో ఉండటంతో అభిమానులు ఈ అంచనాలు వేస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ అభిమానులు కొత్త పోస్టర్లు, ఎడిట్లతో నెట్టింట హల్‌చల్ చేస్తున్నారు. ఇక యంగ్ టైగర్ తదుపరి చిత్రం కోసం అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 47లోనూ అదే అందం..

### తన డైట్ సీక్రెట్ చెప్పిన భూమిక

హైదరాబాద్, మే 8 : ఒకప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ కథానాయికగా వెలుగొందిన భూమిక చావ్లా ఇప్పటికీ అదే అందం, ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. 47 ఏళ్ల వయసులోనూ ఎంతో యంగ్‌గా కనిపిస్తున్న భూమిక తాజాగా తన ఆరోగ్య రహస్యాలను, రోజువారీ జీవనశైలిని అభిమానులతో పంచుకుంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన డైట్ ప్లాన్, ఫిట్‌నెస్ అలవాట్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ‘యువకుడు’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భూమిక, ‘ఖుషీ’, ‘ఒక్కడు’, ‘సింహాద్రి’, ‘వాసు’, ‘మిస్సమ్మ’ వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. పెళ్లి తర్వాత కొంతకాలం సినిమాలకు దూరమైన ఆమె, ఇప్పుడు మళ్లీ కీలక పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తన అందం వెనుక ఎలాంటి ఖరీదైన డైట్‌లు లేదా కఠినమైన నియమాలు లేవని భూమిక తెలిపింది. తాను పూర్తిగా శాఖాహారినని, ఇంట్లో తయారుచేసిన సాధారణ ఆహారానికే ప్రాధాన్యం ఇస్తానని చెప్పింది. ఆహారంలో మసాలాలు చాలా తక్కువగా ఉంటాయని, ఏది తిన్నా మితంగా తినడమే తన ఆరోగ్య రహస్యమని వెల్లడించింది ప్రతిరోజూ యోగా, వాకింగ్ తప్పకుండా చేస్తానని భూమిక చెప్పింది. మానసిక ప్రశాంతత కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందని, శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి స్విమ్మింగ్ కూడా చేస్తానని తెలిపింది. ఎక్కువగా నీరు తాగడం, తాజా పండ్లు తీసుకోవడం తన అలవాటని పేర్కొంది. సరైన నిద్ర కూడా ఆరోగ్యానికి చాలా ముఖ్యమని భూమిక వెల్లడించింది. రాత్రి 10:30 లోపే నిద్రపోవడానికి ప్రయత్నిస్తానని, తగినంత విశ్రాంతి లేకపోతే చిరాకు వస్తుందని చెప్పింది. మనసు ప్రశాంతంగా ఉంటేనే చర్మం కాంతివంతంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. ఇక ప్రస్తుతం భూమిక మరోసారి సినిమాల్లో బిజీ అవుతోంది. ఇటీవల తల్లి పాత్రల్లోనూ తన నటనతో ఆకట్టుకుంటున్న ఆమె, మంచి కథలు వస్తే మరిన్ని తెలుగు సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.





## సూర్యపై క్రష్ ఉందన్న లైలా

**హైదరాబాద్, మే 8:** ఒకప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ కథానాయికగా ప్రత్యేక గుర్తింపు సంపాదించిన లైలా చాలా కాలం తర్వాత మళ్లీ టాలీవుడ్‌లో సందడి చేస్తున్నారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా తమిళ స్టార్ హీరో సూర్యపై తనకు ఉన్న అభిమానాన్ని సరదాగా వెల్లడించడం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న లైలా తన సినీ ప్రయాణం, రీఎంట్రీ అనుభవాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా హీరో సూర్య గురించి ప్రస్తావిస్తూ.. “నాకు సూర్యపై చాలా పెద్ద క్రష్ ఉండేది. ఆయన నటన, వ్యక్తిత్వం నాకు చాలా ఇష్టం” అంటూ నవ్వుతూ చెప్పారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. అలాగే చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటించడం ఎంతో ఆనందంగా ఉందని లైలా తెలిపారు. ప్రస్తుతం విడుదలైన ‘గోదారి గట్టుపైన’ చిత్రంలో నటించడం తనకు మంచి అనుభూతినిచ్చిందని చెప్పారు. ముఖ్యంగా గోదావరి ప్రాంతపు సహజ వాతావరణం, కథలోని భావోద్వేగాలు తనను బాగా ఆకట్టుకున్నాయని వెల్లడించారు. తెలుగు ప్రేక్షకుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని లైలా పేర్కొన్నారు. గతంలో తాను నటించిన సినిమాలకు ప్రేక్షకులు చూపిన ఆదరణ వల్లే మళ్లీ నటించాలనే ఆసక్తి కలిగిందని తెలిపారు. మంచి కథలు, బలమైన పాత్రలు వస్తే ఇకపై కూడా తెలుగు సినిమాల్లో కొనసాగుతానని స్పష్టం చేశారు. లైలా రీఎంట్రీపై అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు తన అందం, నటనతో ప్రేక్షకులను అలరించిన ఆమె మళ్లీ తెరపై కనిపించడం పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.





Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com